**Pages - 60 - Rs. 10/-**

# శివానంద భారతి

## దివ్య జీవన ఆధ్యాత్మిక, సాంస్కృతిక మాసపత్రిక


ఆగష్టు : 2018

శ్రీ విళంబి : - ఆషాఢం శ్రావణం

సంపుటి : 16 సంచిక - 10




స్వామి శివానంద



స్వామి చిదానంద



స్వామి దేవానంద



స్వామి సత్యవ్రతానంద


**స్వతంత్ర భారత్ కీ జై**

**భారత్ మాతాకీ జై**



**స్వాతంత్ర్య దినోత్సవం**

**15-08-2018**



యోగి అరవింద జయంతి
15-08-2018



వరలక్ష్మీవ్రతం
24-08-2018




రక్షాబంధన్
26-08-2018


## ఏ.పి.డివైన్ లైఫ్ సొసైటి

శ్రీ శివానందాశ్రమం, పద్మారావునగర్, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం

*Spiritual Monthly Magazine* : **SIVANANDA BHARATHI**

స్వామి చిదానంద ఉషోదయ ఉపన్యాసాలు

# (21) జ్ఞానమే అభ్యుదయానికి మూలాధారం



ఆ పరమాత్మ పూలదండలోని దారంలా ఉన్నాడు. ఏవీ పుట్టక ముందు ఆయన ఉన్నాడు ; సృష్టికాది అయిన ఆదిశక్తే ఆయన. ఆదివ్యశక్తి తత్త్వాన్ని మనకు అనుసంధానం చేసినది గురువే. ఆ దేవదేవునికి గురువుకు ప్రణామాలు. విశ్వవ్యాపి పరమాత్మను చూపించి, ముక్తి మార్గముపదేశించిన గురువు దివ్యజ్యోతి.

మనల్ని రెండు విధాలుగా బంధించే గురువులున్నారు. దేనికీ బంధితులు కావద్దని ఒకరు, స్వాతంత్ర్యం జన్మహక్కని ఇంకొకరు బోధిస్తున్నారు. మనం బ్రహ్మరూపులం అని గ్రహిస్తే వారీమాటలు చెప్పరు కదా !

కఠిన శాసనాల్లోగానీ, విపరీతమైన స్వేచ్ఛలోగానీ, పడిపోరాదు. ప్రతీ విషయానికి కాలం-నియమం ఉన్నాయని గుర్తించాలి. అయితే సాధన ఎంత అవసరమో అంత ఉండాలి. ప్రదర్శనార్థం బూటకపు నియమాలతో జీవించరాదు అన్నారు గురుదేవులు.


గురుదేవులు సగుణ-నిర్గుణ బ్రహ్మ ఉపాసకులు. నిరహంకార, నిస్వార్థ, వాంఛారహిత సేవానిరతులు. దైవం విషయంలో నిర్లక్ష్యం పనికిరాదన్న మహాత్ములు.

సర్వవ్యాపియైన పరమాత్మను మనకూ వర్తింపచేసుకోవాలి. మనసర్వస్వం, మనోవాక్కాయ కర్మలు అన్నీ ఆయనే. వీటిని సద్వినియోగం చేస్తూ పవిత్రంగా ఉండాలి. ఇతరుల్ని తూలనాడ డానికి మనోవాక్కాయ కర్మల్ని ఉపయోగించరాదు. అన్ని ఇంద్రియాల్లో దైవరూప మున్నదని భావించాలి. మనలోని ఆ దివ్యత్వాన్ని గుర్తించి జీవించాలి.

అలా కాకుండా దైవమే లేదనే నాస్తికుల, కమ్యూనిష్టుల వాదనల్లో పడి దివ్యత్వానికి దూరంకారాదు. లోన దివ్యత్వమున్నది; విశ్వమంతా దివ్యత్వమున్నది. ఈ రెండు సత్యాలను గుర్తించి జీవించాలి.

**అనుసరణ : ధర్మవీర**

**వేమన వేదాంతం**



# అడ్డం పడకండన్నా !

**ఇచ్చువాని యొద్ద నీయని వాడున్న**
**చచ్చుగాని యీవి సాగనీడు**
**కల్పతరువు క్రింద గచ్చుచెట్టున్నట్టు**
**విశ్వదాభిరామ వినురవేమ ! (వే. ప : 81)**

**అర్థం :** ఇచ్చువాని + ఒద్దన్ = దానంచేసే వ్యక్తి వద్ద ; ఈయని వాడు + ఉన్న = దానం చేయని వ్యక్తి ఉంటే ; చచ్చు + కానీ = చావనైనా చస్తాడు గాని ; ఈవి = దానమిచ్చే విధానాన్ని (ఇచ్చే వ్యక్తిని) ; సాగను + ఈడు = దానం ఇవ్వకుండా అడ్డు పడతాడు ; కల్పతరువు క్రింద = కోరిన కోరికలు తీర్చే చెట్టు క్రింద ; గచ్చు చెట్టు + ఉన్నట్లు = ముండ్లతో ఉన్న గచ్చు చెట్టున్న విధంగా ఉంటుంది.

**భావం :** దానంచేసే దాత దగ్గర పిసిని గొట్టువాడున్నట్లయితే అతను చావడానికైనా సిద్ధపడతాడు గానీ, దానంచేసే వ్యక్తిని దానం చేయనివ్వడు. ఇది నిజంగా కోరిన కోరికలు తీర్చే కల్పవృక్షం క్రింద, ముండ్లున్న గచ్చు చెట్టున్నట్లుగానే చెప్పుకోవాలి.

**వ్యాఖ్య :** ఒకాయనకు దాన గుణముంది ; కాని ఆయన దగ్గరున్న వ్యక్తి అడ్డుపడుతుంటాడు. బలిచక్రవర్తి వామనునికి దానం చేస్తున్నాడు. అందుకొరకు పాత్రలోని నీళ్లను ధారగా పోస్తున్నాడు. రాక్షస గురువు శుక్రాచార్యుల వారికిది ఇష్టంలేదు. అందుకే ఆ నీళ్ల ధారకు అడ్డుపడి, దెబ్బతిన్నాడు, ఒంటి కంటి శుక్రాచార్యులయ్యారు.

దానం–ధర్మం త్యాగం ఈ దేశంలోని దివ్య గుణాలని అధ్యయనంచేసిన ఎందరో దానశీలురయ్యారు. ఆ కారణంగా ఈ దేశంలో పాత్రులైనవారికి అన్నమైనా, విద్యయైనా, ధనమైనా, సేవయైనా, శ్రమనైనా దానమనే పేరుతో ఇచ్చి సేవాధర్మాన్ని మనఃపూర్వకంగా కొనసాగించే ఎవరికైనా సహకరించడం కనీస ధర్మమవుతుంది.

కానీ, అటువంటి దానశీలుని దగ్గర ఓ పిసినారి ఉంటే, కల్పవృక్షం క్రింద గచ్చు (ముండ్ల) చెట్టున్నట్టు అంటున్నారు యోగవేమన. ఇంతకూ సందేశమేమిటంటే, ఇచ్చేవాణ్నినివ్వండి ! బతుకులు బాగుపడతాయి. పిసినిగొట్టులారా ! మీరు దానశీలురకు అడ్డుపడకండి అని . . .

– *ఆచార్య కసిరెడ్డి*

Date of Publication : 23.07.2018 - Posted pm 26, 27th

**LICENCE NO. H/SD/ 517 /18-20 DT. 12.03.2018**

**RNI No. TELBIL/2002/08571**

**SIVANANDA BHARATHI (MONTHLY)**

## మంచి శ్లోకం

**శ్లో॥ ఉద్యమం సాహసం ధైర్యం – బుద్ధిః శక్తిః పరాక్రమః ।**

**షడేతేయత్ర వర్తంతే – తత్ర దేవస్సహాయకః ॥ (నీతి శాస్త్రమ్)**

<u>భావం</u> : కష్టాలు వచ్చినపుడు నిరాశపడకుండా ప్రయత్నం చేయాలి (1), సాహసం చేయాలి(2), ధైర్యంతో ఉండాలి (3) బుద్ధినుపయోగించాలి (4) శక్తిని ప్రదర్శించాలి(5) పరాక్రమంతో వ్యవహరించాలి (6). ఈ ఆరుగుణాలున్న వారికి దేవతలే సహాయంచేస్తారు; అంటే దివ్యశక్తులు అతనిలో ఉంటాయన్నమాట.

## మంచి పద్యం

**క॥ కా కేమి తన్ను తిట్టెనె ?**
**కోకిల ధనమేమి తన్ను గోకొమ్మనెనే ?**
**లోకము బగయగు పరుసని**
**వాకున, చుట్టమగు మధుర వాక్యము కలిమిన్ (చాటువు)**

**భావం :** కాకి ఎవరినీ తిట్టలేదు ; కాని దాని అరుపు బాగుండదు ; దగ్గరికి రానీయం. కోకిల ధనమేమీ ఇవ్వలేదు ; కాని పాటకు ఇష్టపడతాం. అంటే లోకం మంచిగా మాటాడే వారిని ఇష్టపడుతుంది. కాబట్టి మంచిగా మాటాడాలని సందేశం.

**Book - Post (Printed Matter)**

**To**

______________________________

______________________________

______________________________

______________________________

**Printed and Published by**
**G. SUDHIR KUMAR on behalf of A.P. DIVINE LIFE SOCIETY,**
**Printed at Natural Gray Offset Press, # 10-2-11/1, Opp. IDBI Quarters,**
**I.T. Towers Road, AC Guards, Hyderabad - 500004,**
**Published at : A.P. DIVINE LIFE SOCIETY SIVANANDA ASHRAM**
**6-1-110, Padmaraonagar,** Secunderabad - 500 025.
**Email : apdlssec@gmail.com, website : http://apdls.yolasite.com**
**Editor : Acharya Kasireddy Venkat Reddy.**
Tel : 040-27503274